ChimataMusic.com
Patha Patala Parnasala

# చిలకమ్మ పలికింది.. చిగురాకు కులికింది

**చిత్రం:** కార్తీకదీపం (1979)

**పాడినవారు:** బాలు, జానకి

**సంగీతం:** సత్యం

**గీత రచయిత:**

---

**పల్లవి:**

చిలకమ్మ పలికింది.. చిగురాకు కులికింది

చిలకమ్మ పలికింది.. చిగురాకు కులికింది

చిరునవ్వు చిలికించవే.. నీ లేత సింగారమొలికించవే..

నీ లేత సింగారమొలికించవే

ChimataMusic.com
Patha Patala Parnasala

గోరొంక కూసింది.. గోరింట పూసింది

గోరొంక కూసింది.. గోరింట పూసింది

ముత్యాల మనసియ్యరా.. నీ తీపి ముద్దుల్లో ముంచెయ్యరా..

నీ తీపి ముద్దుల్లో ముంచెయ్యరా

**చరణం 1:**

పాలబుగ్గ కందితే తెలిసింది.. పూలసిగ్గు పూచిందనీ

ఆ హా.. అ హ హ హ హా ఆ హ హా

పైటకొంగు జారితే తెలిసింది.. పిల్లగాలి వీచిందనీ

ఈ సిగ్గు బరువు నేనోపలేను

ఈ సిగ్గు బరువు నేనోపలేను

నీ కంటిపాపలో దాచుకో నన్ను.. దాచుకో నన్ను

చిలకమ్మ పలికింది.. చిగురాకు కులికింది

ముత్యాల మనసియ్యరా.. నీ తీపి ముద్దుల్లో ముంచెయ్యరా..

ఉహూ

నీ తీపి ముద్దుల్లో ముంచెయ్యరా

చరణం 2:

కోయిలమ్మ పాడితే తెలిసింది.. కొత్త ఋతువు వచ్చిందని

ఆ హా హా హా హ

కొండవాగు దూకితే తెలిసింది.. కోడె వయసు పొంగిందని

ఈ వయసు హోరు నేనాపలేను

ఈ వయసు హోరు నేనాపలేను

నీ కౌగిలింతలో దోచుకో నన్ను.. దోచుకో నన్ను

ChimataMusic.com
Paata Paatala Parnasala

చిలకమ్మ పలికింది.. చిగురాకు కులికింది

గోరొంక కూసింది.. గోరింట పూసింది

చిరునవ్వు చిలికించవే.. నీ లేత సింగారమొలికించవే..

నీ తీపి ముద్దుల్లో ముంచెయ్యరా